మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 98
పేజీలు : 3


బుధవారం 29.10.2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


## జూబ్లీహిల్స్ బై పోల్‌కు సర్వం సిద్ధం..

### -127 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు



**టీ మీడియా , అక్టోబర్ 28 ,హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ఎన్నికల అధికారులు సర్వం సిద్ధం చేశారు. నియోజకవర్గం వ్యాప్తంగా 127 పోలింగ్ కేంద్రాల్లో 407 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఒక్కో పోలింగ్ బూత్‌కి నాలుగు చొప్పున 1,628 బ్యాలెట్ యూనిట్లను ఎన్నికల అధికారులు సిద్ధం చేశారు. అదనంగా 20 శాతం బ్యాలెట్ యూనిట్లను సిద్ధంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఉప ఎన్నికలో భాగంగా 509 కంట్రోల్ యూనిట్లు, 509 వీవీ ప్యాట్లు సిద్ధం చేశారు. ఇప్పటికే ఈవీఎంల ర్యాండమైజేషన్ పూర్తై పోయిందన్నారు. ఇక జూబ్లీహిల్స్ బై పోల్ నేపథ్యంలో నేడు నియోజకవర్గానికి కేంద్ర బలగాలు రానున్నాయి. ఏడు కంపెనీల కేంద్ర బలగాలతో పాటు 1600 మంది లోకల్ పోలీసులతో భారీ బందోబస్తు కల్పిస్తున్నారు. ఇప్పటి వరకు అభ్యర్థులు చేసిన ఖర్చుల రిజిస్టర్‌ను ఎన్నికల వ్యయ పరిశీలకులకు చూపించాలని ఆదేశించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతితో జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఇక బీఆర్ఎస్ తరఫున ఆయన సతీమణి మాగంటి సునీత, కాంగ్రెస్ తరపున నవీన్ యాదవ్, బీజేపీ తరపున దీపక్ రెడ్డి బరిలో ఉన్నారు. నిరుద్యోగుల తరపున మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఆస్మా కూడా పోటీలో ఉన్నారు. నవంబర్ 11వ తేదీన ఉప ఎన్నికకు పోలింగ్ జరగనుంది.

# మొంథా తుపాన్ ఎఫెక్ట్

## 2 రోజులు అతి భారీ వర్షాలు



- 18 విమానాలు రద్దు
- 107 రైళ్లు రద్దు ,6 దారి మళ్లింపు



**టీ మీడియా, అక్టోబర్ 28,హైదరాబాద్ బ్యూరో :** మొంథా తుఫాను ప్రభావం నేపథ్యంలో శంషాబాద్? నుంచి ఆంధ్రప్రదేశ్?కు వెళ్లాల్సిన 18 విమాన సర్వీసులు రద్దు అయ్యాయి. వాతావరణం అనుకూలించని కారణంగా హైదరాబాద్? నుంచి విజయవాడ, విశాఖపట్టణం, రాజమహేంద్రవరానికి వెళ్లాల్సిన విమానాలను రద్దు చేసినట్లు అధికారులు తెలిపారు. రైల్వేశాఖ .107 రైళ్లను రద్దు చేసింది.6 రైళ్లు దారి మళ్లింపు - 18 రైళ్ల సమయాల్లో మార్పులుచేసారు.

తెలంగాణలోని ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం మహబూబాబాద్, వరంగల్ జిల్లాలలో అక్కడక్కడ భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. దీంతో 12 జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. రేపు తెలంగాణలోని నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, నల్లగొండ, సూర్యాపేట, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, కొమరం భీం జిల్లాలలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. 17 జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీచేసింది. తెలంగాణ లోని దాదాపు అన్ని జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది.

### విమాన సర్వీసులు రద్దు



మొంథా తుపాను ప్రభావం నేపథ్యంలో శంషాబాద్? నుంచి ఆంధ్రప్రదేశ్?కు వెళ్లాల్సిన 18 విమాన సర్వీసులు రద్దు అయ్యాయి.

వాతావరణం అనుకూలించని కారణంగా హైదరాబాద్? నుంచి విజయవాడ, విశాఖపట్టణం, రాజమహేంద్రవరానికి వెళ్లాల్సిన విమానాలను రద్దు చేసినట్లు అధికారులు తెలిపారు. విజయవాడ, విశాఖ, రాజమహేంద్రవంర నుంచి శంషాబాద్? రావాల్సిన 17 విమాన సర్వీసులను కూడా రద్దు చేసినట్లు పేర్కొన్నారు. రద్దయిన వాటిలో విశాఖపట్టణం నుంచి 9, రాజమహేంద్ర వరం నుంచి 5, విజయవాడ నుంచి 5 విమానాలు ఉన్నాయి.

### 107 రైళ్లు రద్దు

దక్షిణ మధ్య రైల్వే అప్రమత్తమైంది. మొంథా తుపాను ప్రభావం నేపథ్యంలో ఏపీ రాష్ట్రంలోనిఇ కోస్తా ప్రాంత జిల్లాలకు వెళ్లే పలు రైళ్లను రైల్వేశాఖ రద్దు చేసింది. 107 రైళ్లను రద్దు చేసింది. దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్?వో శ్రీధర్ తెలిపారు. మంగళవారం 70, బుధవారం 36, గురువారం ఒక రైలును రద్దు చేసినట్లు వెల్లడించింది. ప్రయాణికుల సౌకర్యార్థం హెల్ప్‌డెస్కులు, రైల్ నిలయంలో కంట్రోల్ రూమ్, వార్ రూమ్ ఏర్పాటు చేశామని అన్నారు.


### 6 రైళ్లు దారి మళ్లింపు

హైదరాబాద్, చెన్నై, భువనేశ్వర్, బెంగళూరు, విజయవాడ, విశాఖపట్టణం, రాజమహేంద్రవరం, కాకినాడ, గుంటూరు, తెనాలి, రేపల్లె, మార్కాపురం, మచిలీపట్నం, నిడదవోలు, నర్సాపురం, భీమవరం, ఒంగోలు, మాచర్ల నుంచి బయల్దేరే పలు రైళ్లు రద్దు అయ్యాయి. 6 రైళ్లను దారి మళ్లించినట్లు 18 రైళ్ల సమయాల్లో మార్పులు చేసినట్లు అధికారులు వివరించారు. రద్దైన రైళ్ల వివరాలను రైల్వేశాఖ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. రైళ్ల రద్దు సమాచారాన్ని ప్రయాణికులకు పంపింది. ఆయా ప్రయాణికులకు టికెట్ మొత్తం తిరిగి చెల్లించనుంది. మరోవైపు ఏపీలోని విజయవాడ డివిజన్‌లోని ప్రధాన రైల్వే స్టేషన్లలో హెల్ప్ డెస్కులను రైల్వేశాఖ ఏర్పాటు చేసింది.

## పునరావాసల్లో..

# లోటుపాట్లు ఉండొద్దు

- క్షేత్రస్థాయిలో ఉండి భరోసా ఇవ్వాలి
- మొంథా పై సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్




**టీ మీడియా, అక్టోబర్ 28,అమరావతి బ్యూరో :** మొంథా తుపాను ప్రభావంపై మంత్రులు, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రాణనష్టం లేకుండా ఆస్తినష్టం ఎక్కువ జరగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముందస్తు జాగ్రత్తలు, సహాయక చర్యలు, పునరావాసం, నష్టం అంచనా అనే అంశాలపై అధికారులు ఫోకస్ పెట్టాలన్నారు. కాల్వలు, చెరువులకు గండిపడకుండా చూడాలని నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండండని తెలిపారు. లంక గ్రామాల ప్రజలను అప్రమత్తం చేస్తూ పునరావాస కేంద్రాలకు తరలించాలని అలానే అక్కడ వారికి ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. తీరం దాటిన తర్వాత కూడా భారీ వర్షాలు పడే అవకాశం ఉందని అందువల్ల అలెర్టుగా ఉండాలని సీఎం ఆదేశించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో కలిసి పని చేయాలని సమస్య ఉందనుకున్న ప్రాంతాల్లో ఇరువురూ క్షేత్ర స్థాయిలో ఉంటే ప్రజలకు భరోసా ఇచ్చినట్టు అవుతుందని సూచించారు. భారీ వర్షాల వల్ల నీరు నిల్వ ఉండకుండా కాలువలు, డ్రైన్ల ద్వారా నీటిని బయటకు పంప్ చేయాలని సూచించారు. విజయవాడ, ఏలూరు, భీమవరం వంటి ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచిపోకుండా గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం లోపం అనేది ఉండకూడదని సీఎం ఆదేశించారు. తుపాను ప్రభావిత జిల్లా కలెక్టర్లు ప్రతి గంటకూ బులెటిన్ రిలీజ్ చేయాలని మీడియాకు వాస్తవ పరిస్థితిని వివరించాలని సీఎం సూచించారు. తప్పుడు సమాచారం, ప్రజలను భయ భ్రాంతులకు గురి చేసే వార్తలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. రైతు సేవా కేంద్రాల్లో సిబ్బంది అందుబాటులో ఉండాలని రైతులకు తుపాను అలెర్టులు ఎప్పటికప్పుడు చేరేలా చూడాలని ఆదేశించారు. పంట నష్టంపై ప్రాథమిక, పూర్తి స్థాయి అంచనాలను రూపొందించుకునే దిశగా దృష్టి పెట్టాలని చెప్పారు. మొంథా తుపాను ప్రభావం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పరిస్థితిని అంచనా వేసుకుని జాతీయ రహదారులపై రాకపోకలను నిలపాలని, ఒకవేళ నిలపాల్సి పరిస్థితే వస్తే ముందుగానే సమాచారం అందివ్వాలని సీఎం తెలిపారు.

అంతకు ముందు మొంథా తుపాను ప్రభావంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆర్టీజీఎస్ నుంచి సమీక్షించారు. ప్రస్తుతం తుపాను తీరానికి దగ్గరగా వస్తోందని, కోస్తాంధ్ర జిల్లాలపై దీని ప్రభావం ప్రారంభమైందని అధికారులు వెల్లడించారు. కాకినాడ, మచిలీపట్నం, విశాఖ తదితర తీరప్రాంతాల్లో వర్షాలు, గాలుల తీవ్రత ఉందని చెప్పారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు. గతంలో వచ్చిన తుపానుల నష్టాన్ని బేరీజు వేసుకుని తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తుపాను తీరం దాటే కాకినాడ, ఆ

మిగతా 3లో..

## వెలవెలబోతున్న బస్టాండ్లు

### -తుపాన్ కారణంగా 139 బస్ సర్వీసులు రద్దు



**టీ మీడియా అక్టోబర్ 28 ,విజయవాడ :** నిత్యం వేలాది మంది ప్రయాణికులతో కిటకిటలాడే విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టాండ్. ఒక్కసారిగా ప్రయాణికులు లేక వెలవెలబోయింది. మ్నొంథా తుపాన్ ప్రభావంతో ప్రయాణికుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. సాధారణ రోజులతో పోలిస్తే నేడు టికెట్ల బుకింగ్స్ సగానికి సగం తగ్గాయని ఆర్టీసీ అధికారులు తెలిపారు. మొంథా తుపాను తీర ప్రాంత ప్రజలనే కాకుండా, దాని చుట్టూ పక్కల ప్రాంతాల మీద కూడా ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా, రోడ్డు రవాణా వ్యవస్థపై ఈ తుపాను ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. అత్యంత రద్దీగా ఉండే పండిట్ నెహ్రూ బస్ స్టాండ్ ఒక్కసారిగా ప్రయాణికులు లేక మూగబోయింది.

### 139 బస్ సర్వీసులు రద్దు

పండిత్ నెహ్రూ బస్ స్టేషన్ నుంచి ప్రతి రోజూ దాదాపు 400 బస్ సర్వీసుల నడిచేవి. కానీ తుపాన్ నేపథ్యంలో 139 బస్ సర్వీసుల రద్దు చేయాల్సి వచ్చింది. భారీ వర్ష సూచన రద్దవుతున్న బస్సులు ఈ పరిస్థితుల నడుమ, పండిట్? నెహ్రూ బస్టాండ్?లో ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పడిపోయింది. ఆర్టీసీ ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా కొన్ని రూట్లలో బస్సు సర్వీసులను పూర్తిగా నిలిపివేశారు. మరికొన్ని రూట్లలో ఆలస్యంగా నడుపుతున్నారు. చాలా వరకు బస్టాండ్?లో ప్రయాణికులు కనిపించడం లేదు. టికెట్ కౌంటర్ల వద్ద కేవలం ఒకరిద్దరు ప్రయాణికులు మాత్రమే కనిపిస్తున్నారు. బస్టాండ్ అంతా ఖాళీ సీట్లతో దర్శనమిస్తోంది. ప్రయాణికులు లేకపోవటంతో టికెట్ బుకింగ్స్ కూడా భారీగా తగ్గాయని ఆర్టీసీ సిబ్బంది చెబుతున్నారు. సాధారణ సమయంలో 150 పైగా టికెట్లు బుక్ అయ్యేవని, తుపాన్ ప్రభావంతో ఆ సంఖ్య 30, 40 టికెట్లకు పడిపోయిందని అధికారులు చెబుతున్నారు. అవి కూడా కేవలం హైదరాబాద్ , కర్నూలు లాంటి ప్రాంతాలకే బుక్ చేస్తున్నామని చెబుతున్నారు. తుపాను హెచ్చరికల నేపథ్యంలో: సాధారణ రోజుల్లో బస్టాండ్?లో ఉన్న బస్సులన్నీ ప్రయాణికులతో కిక్కిరిసిపోయేవి. కానీ నేడు మాత్రం భిన్నమైన పరిస్థితి ఉంది. బస్సులు ఉన్నప్పటికీ ప్రయాణికులు మాత్రం లేరు. తుపాన్ హెచ్చరికల నేపథ్యంలో ప్రయాణికులు ప్రయాణాలు వాయిదా వేసుకున్నారు. దీంతో ప్రయాణికుల సంఖ్య భారీగా తగ్గిందని ఆర్టీసీ అధికారులు చెపుతున్నారు. తుపాను దృష్ట్యా భద్రతా చర్యలో భాగంగా అనేక రూట్లలో బస్సు సర్వీసులు నిలిపివేయగా, మరికొన్ని రూట్లలో పరిమిత స్థాయిలో బస్సులు నడుపుతున్నామని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే మ్నొంథా తుపాన్ కారణంగా విజయవాడ నుంచి కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్ వెళ్లే బస్సులు రద్దు చేయాల్సి వచ్చిందని అన్నారు. వాటితో పాటు ప్రయాణికులు లేక పలు ప్రాంతాలకు వెళ్లే 139 బస్ సర్వీసులు కూడా రద్దు చేశామన్నారు. తుపాన్ ప్రభావం ఉన్నందున్న ఉన్నతాధికారుల సూచనల మేరకు మాత్రమే బస్సులు నడుపుతున్నామని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు.

## మావోయిస్ట్ పార్టీకి...

# మరో ఎదురు దెబ్బ

**లొంగిపోయిన బండి ప్రకాశ్, చంద్రన్న**
**పోలీసుల ఎదుట లొంగిపోయిన**
**మావోయిస్ట్ కీలక నేతలు బండి ప్రకాశ్,**



**టీ మీడియా, అక్టోబర్ 28,హైదరాబాద్ బ్యూరో :** మావోయిస్ట్ పార్టీకి మరో ఎదురు దెబ్బ తగిలింది. ఆ పార్టీ కీలక నేత బండి ప్రకాశ్ లొంగిపోయారు. ఆయనతో పాటు మరో మావోయిస్టు పుల్లూరి ప్రసాదరావు అలియాస్ చంద్రన్న సైతం లొంగిపోయారు. తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో బండి ప్రకాశ్‌తో కలిసి పుల్లూరి ప్రసాదరావు లొంగిపోయినట్లు పోలీసులు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఉన్న బండి ప్రకాశ్, మావోయిస్టు పార్టీలో 45 సంవత్సరాలు వివిధ స్థాయిల్లో పని చేశారు. ప్రభాత్ అనే పేరుతో ప్రెస్టీమ్ ఇన్చార్జిగా కూడా బాధ్యతలు నిర్వర్తించారు.

### ముఖ్యమంత్రి పిలుపుతో లొంగిపోయారు

మావోయిస్టుల లొంగుబాటు వివరాలను తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి మీడియా సమావేశంలో వెల్లడించారు. పోలీసుల ఎదుట లొంగిపోయి, జనజీవన స్రవంతిలో కలిసిన మావోయిస్టులపై ఎలాంటి చర్యలు ఉండవని ఆయన స్పష్టం చేశారు. మావోయిస్టు నేత బండ ప్రకాశ్ అలియాస్ ప్రభాత్ 45 సంవత్సరాలు వివిధ స్థాయిల్లో పని చేశారని తెలిపారు. అతని స్వస్థలం తెలంగాణలోని మందమర్రి అని, ఏడో తరగతి చదువుతున్నప్పుడే నక్సలిజం వైపు ఆకర్షితులయ్యారని, 2004లో జరిగిన శాంతి చర్చల్లో ప్రకాశ్ పాల్గొన్నారని తెలిపారు. 2019లో స్టేట్ కమిటీ సభ్యుడయ్యారని, నేషనల్ పార్క్ ఏరియా కీలక ఆర్గనైజర్‌గా బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. 1980లో మావోయిస్టు మరో నేత పుల్లూరి ప్రసాదరావు కిషన్‌జీకి అనుచరుడిగా మారారని డీజీపీ తెలిపారు. 1981లో పీపుల్స్ వార్‌లో చేరి 1983లో కమాండర్ అయ్యారని, 1992లో ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శిగా పని చేశారని చెప్పారు. 2008లో మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడు అయ్యారని, 17 ఏళ్ల పాటు మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడిగా ఉన్నారని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపుతో పుల్లూరి ప్రసాదరావు లొంగిపోయారని వివరించారు.

### సీఎం పిలుపుతో ముందుకు

ఈ సందర్భంగా తమది లొంగుబాటు కాదని, అభివృద్ధిలో కలిసి పని చేయడానికి వచ్చామని చంద్రన్న పేర్కొన్నారు. సీఎం రేవంత్? రెడ్డి పిలుపుతో ముందుకు వచ్చామన్నారు. 'ఇప్పటి వరకు ఉద్యమంలో పీడిత ప్రజల కోసమే పని చేశాను. భవిష్యత్తులో కూడా ప్రజల కోసమే పని చేస్తాను. మా సిద్ధాంతం ఓడిపోలేదు, ఓడించడం ఎవరితరం కాదు. ప్రజల మధ్య ఉండి సేవ చేయాలనుకున్నాను. నా ఆయుధాలను పార్టీకి ఇచ్చి వచ్చాను' అని వెల్లడించారు.

## హరీశ్‌రావుకు పితృ వియోగం

2లో..

## కరెంట్ వైర్లకు తగిలి కాలిబుడిదైన బస్సు

3లో..

## మీకెందుకు టెన్షన్?

3లో..

## ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ మృతి



**టీ మీడియా, అక్టోబర్ 28, బెల్లంపల్లి:** బెల్లంపల్లి ఎంపీడీవోగా పనిచేస్తున్న కె. మహేందర్ వేధింపులు తట్టుకోలేక కార్యాలయంలో ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న దుగుట భార్గవ్ అనే ఉద్యోగి మానసిక వేదనకు గురై అనారోగ్యంతో మృతి చెందారు. కాసిపేట మండలంలోని ముత్యం పల్లి గ్రామానికి చెందిన దుగుట భార్గవ్ గత 8 ఏళ్లుగా బెల్లంపల్లి మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం (ఈజీఎస్) విభాగంలో టెక్నికల్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్నారు. మండల పరిషత్ అధ్యక్షుల పదవీ కాలం ముగియడంతో కార్యాలయంలో ఎంపీడీవో మహేందర్ అన్ని తానై వ్యవహరిస్తున్నారు. మండలంలో కీలకంగా వ్యవహరిస్తున్న ఒక నాయకునికి కొమ్ము కాస్తూ ప్రతి నెల వివిధ శాఖల ఉద్యోగుల నుండి లంచం రూపంలో డబ్బులు వసూలు చేస్తున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మహేందర్ మానసిక వేధింపులు భరించలేక పలు శాఖల ఉద్యోగులు, ఉద్యోగులు సతమతమవుతున్నారు. కార్యాలయానికి వచ్చే ప్రజలతో పాటు ప్రభుత్వ ఉద్యోగులను కూడా ఎంపీడీవో చిన్న చూపు చూసిన సందర్భాలు అనేకం. రాజకీయ నాయకుల అండదండలతో మండల పరిషత్ కార్యాలయాన్ని తన గుప్పిట్లో పెట్టుకుని ఉద్యోగులను, సిబ్బందిని వేధిస్తూ నెలనెలా డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్నాడు. ఎంపీడీవో మహేందర్ వేధింపులు తాళలేకనే ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ దుగుట భార్గవ్ అనారోగ్యానికి గురై మంగళవారం మృతి చెందడం సహ ఉద్యోగులతో పాటు కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది జీర్ణించుకోలేకపోతున్నారు. ఎంపీడీవో కార్యాలయానికి గ్రామాల నుండి ఎవరు ఏ పని మీద వచ్చిన చిరు నవ్వుతో పలకరించే దుగుట భార్గవ్ వేధింపుల వల్ల అనారోగ్యానికి గురై మృతి చెందడం పట్ల ఉద్యోగులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## నన్ను మన్నించండి.. సూసైడ్ నోట్

**-హాస్టల్లో విద్యార్థి ఆత్మహత్యయత్నం**



**టీ మీడియా, అక్టోబర్ 28, నాగర్ కర్నూల్:** నన్ను కన్న తల్లిదండ్రులు నన్ను మన్నించండి అంటూ సూసైడ్ నోట్ రాసి హాస్టల్లో ఉంటూ చదువుతున్న డిగ్రీ విద్యార్థిని ఆత్మహత్యయత్నం చేసింది. ఈ ఘటన నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బీసీ గర్ల్స్ హాస్టల్లో మంగళవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... కొల్లాపూర్ నియోజకవర్గం మొలచింతలపల్లి గ్రామానికి చెందిన స్ఫూర్తి( 21) జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతోంది.మంగళవారం హాస్టల్లో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించింది. ఆ సమయంలో హాస్టల్ వార్డెన్ అందుబాటులో లేకపోవడంతో తోటి స్నేహితులు, సిబ్బంది 108 సహాయంతో ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఆత్మహత్యాయత్నానికి గల కారణాలపై అధికారులు ఆరా తీస్తున్నారు. సుమారు మూడు పేజీల సూసైడ్ లెటర్ హాస్టల్ అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. ప్రేమ వ్యవహారమే కారణమని అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. ప్రస్తుతం విద్యార్థి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వైద్యులు తెలిపారు.

## శాంతి భద్రతల పరిరక్షణ కోసమే కార్డన్ సెర్చ్

**-డిఎస్పి ప్రసన్నకుమార్ తెలిపారు**






**టీ మీడియా , అక్టోబర్ 28: టేక్మాల్:**శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణయే కార్డన్ సెర్చ్ ఉద్దేశమని మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్ తెలిపారు. మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలోని పల్వంచ గ్రామంలో మంగళవారం తెల్లవారు జామున పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటింటికి వెళ్లి వాహనాలను, వాటికి సంబంధించిన పత్రాలను తనిఖీ చేశారు. గ్రామంలో అక్రమ వాహనాలు, అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా ఉన్నారా? అనే విషయాలను ఆరా తీశారు.అనంతరం డీఎస్పీ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ ప్రజల భద్రత మా మొదటి కర్తవ్యమని, కార్డన్ సెర్చ్ ద్వారా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలను గుర్తించి నేరాలను అరికట్టేందుకు చర్యలుతీసుకుంటామని తెలిపారు. ప్రశాంత, భద్రతా వాతావరణం నెలకొల్పుతామని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల భద్రత కోసం పోలీసు శాఖ నిబద్ధతతో పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లాదుర్గం సీఐ రేణుకారెడ్డి, ఎస్సై రాజేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు





## హిందూ జాగృతం ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా

**టీ మీడియా ,అక్టోబర్ 28 ,పెబ్బేరు :**పెబ్బేరు హిందూ జాగృతం ఆధ్వర్యంలో మంగళవారం విజయవంతంగా కొనసాగుతున్న హనుమాన్ చాలీసా పారాయనము ప్రతి ఆదివారం దేవాలయ సేవ ప్రతి మంగళవారం ఆంజనేయ స్వామి దేవాలయంలో ధార్మిక ఆధ్యాత్మికత తో హిందూ బంధువులంతా నిర్వహిస్తున్న హనుమాన్ చాలీసా పారాయణం నేటితో 38వారాలు పూర్తి చేసుకోవడం జరిగింది వీరంపేట ఆంజనేయ స్వామి దేవాలయంలో కార్తీకమాస మొదటి మంగళవారం హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన హాజరైన హిందూ బంధువులందరికీ హిందూ జాగృతం తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.





## ఈత వనాలను నాశనం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు

**టీ మీడియా ,అక్టోబర్ 28, పెబ్బేరు :**పెబ్బేరు మండలం పాత పల్లి గ్రామంలో గీత కార్మికులు వృత్తి జీవనాధారంగా తమ జీవితాలను కొనసాగిస్తున్న తరుణంలో గ్రామానికి చెందిన కొందరు గౌడ కులస్తులపై పడి రాక ఈత వనంలో చెట్లపై మరియు చెట్లకు కట్టిన కల్లులోట్లను సోమవారం అర్ధరాత్రి తర్వాత గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు ఈ విధంగా చేసిన వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకొని గౌడ కుల వృత్తిదారులకు న్యాయం చేయాలని పాత పల్లి గ్రామ గౌడ కులస్తులు సంబంధిత పోలీసు మరియు ఆబ్కారిశాఖ అధికారులను కోరుతున్నారు ఈదాడికి పాల్పడిన వారిపై పోలీసు మరియు అబ్కారీశాఖ చట్టపరంగా చర్యలు తీసుకోనట్లయితే రాష్ట్ర పరిధిలో మరియు జిల్లా మండల గ్రామాల పరిధిలలోగల గీతా కార్మికులం ఏకమై మా నిరసనలు తెలుపుటకు వెనకాడబోమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము దాడికి పాల్పడిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకొని తగిన శిక్ష విధించాలని గ్రామ గౌడ కులస్తులు ప్రాధేయ పడుతున్నారు

# హరీశ్‌రావుకు పితృ వియోగం









**- సీఎం రేవంత్, కేసీఆర్ సహా పలువురి సంతాపం**

**టీ మీడియా, అక్టోబర్ 28, హైదరాబాద్ బ్యూరో :** భారత రాష్ట్ర సమితి నేత, ఎమ్మెల్యే హరీశ్?రావు ఇంట విషాదం నెలకొంది. ఆయన తండ్రి తన్నీరు సత్యనారాయణ కన్నుమూశారు. హైదరాబాద్?లోని క్రిన్స్?విల్లాస్?లో ఆయన పార్థివదేహాన్ని ఉంచారు. పార్టీ నేతల సందర్శన అనంతరం ఫిల్మ్?నగర్?లోని జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో సత్యనారాయణ అంత్యక్రియలు నిర్వహించారు. హరీశ్?రావు తండ్రి సత్యనారాయణ మృతి పట్ల బీఆర్?ఎస్? సంతాపం తెలిపింది. ఈ మేరకు ఆ పార్టీ ఎక్స్?లో పోస్ట్? చేసింది.మృతి పట్ల రెండు రాష్ట్రాల సీఎంలు సంతాపం : తన్నీరు సత్యనారాయణ మృతిపట్ల సీఎం రేవంత్?రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్? సంతాపం తెలిపారు. ఆయన ఆత్మకు శాంతిచేకూరాలని ప్రార్థించారు. హరీశ్?రావు కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. సత్యనారాయణ మృతి పట్ల ఏపీ సీఎం చంద్రబాబు సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**బావతో అనుబంధాన్ని గుర్తుచేసుకున్న కేసీఆర్**

హరీశ్‌రావు తండ్రి, కేసీఆర్ బావ (7వ సోదరి, అక్క లక్ష్మి భర్త) తన్నీరు సత్యనారాయణ మృతి పట్ల మాజీ సీఎం కేసీఆర్ సంతాపం తెలిపారు. ఆయన ఆత్మకు శాంతిచేకూరాలని ప్రార్థించారు. వారి ఇద్దరి మధ్య ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ సమాచారం తెలిసిన వెంటనే హరీశ్‌రావుకు కేసీఆర్ ఫోన్ చేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**మామయ్యకు సంతాపం తెలిపిన కవిత :** సత్యనారాయణరావు మృతి పట్ల కవిత సంతాపం తెలిపారు. సత్యనారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ని ప్రార్థించారు. హరీశ్?రావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**సంతాపం తెలిపిన డిప్యూటీ సీఎం, మంత్రులు**

సత్యనారాయణ మృతి పట్ల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సంతాపం వ్యక్తం చేశారు. హరీశ్?రావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. హరీశ్?రావు తండ్రి మృతిపట్ల మంత్రులు సంతాపం వ్యక్తం చేశారు.

**బండి సంజయ్? సంతాపం**

కేంద్రమంత్రి బండి సంజయ్ సైతం సత్యనారాయణ మృతి పట్ల? సంతాపం తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలన్నారు. హరీశ్?రావు కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యం ఇవ్వాలని ప్రార్థించారు.

**నివాళి అర్పించిన ఎంపీ రఘునందన్?రావు**

సత్యనారాయణ పార్థివదేహానికి ఎంపీ రఘునందన్‌రావు నివాళి అర్పించారు. హరీశ్‌రావు నివాసానికి వెళ్లిన పలువురు బీఆర్ఎస్ నేతలు సంతాపం వ్యక్తం చేశారు. మరోవైపు హరీశ్‌రావు నివాసానికి వెళ్లిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆయన తండ్రి పార్థివదేహానికి నివాళి అర్పించారు. అలాగే పలువురు బీజేపీ ఎంపీలు ఆయనను పరామర్శించారు.

**ప్రచార కార్యక్రమాలు రద్దు**

బీఆర్ఎస్ ప్రచార కార్యక్రమాలు రద్దు చేశారు. హరీశ్‌రావు తండ్రి మృతి నేపథ్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం, ఇవాళ బీఆర్ఎస్ ప్రచార కార్యక్రమాల రద్దు చేస్తున్నట్లు కేటీఆర్? ప్రకటించారు.

## ఉద్దల మహోత్సవం లో ఎమ్మెల్యే



**టీ మీడియా ,అక్టోబర్ 28 ,చిన్న చింతకుంట:**మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం చిన్న చింతకుంట. మండలం వడ్డెమన్ గ్రామం లో ఉద్దాల మహోత్సవం సందర్భంగా పల్లమరి గ్రామంలో (ఉద్దాల చాట) పూజ అనంతరం మధ్యాహ్నం 1-00 గంటలకు చిన్న వడ్డేమాన్ గ్రామంలో ఉద్దాల కార్యక్రమంలో తదనంతరం సాయంత్రం కురుమూర్తి స్వామి జాతర మైదానంలోని ఉద్దాల మండపం వద్ద ఉద్దాలకు నిర్వహించే ప్రత్యేక పూజ కార్యక్రమాలలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి దంపతులు, మంత్రి వాకిట శ్రీహరి సతీమణి పాల్గొన్నారు.కార్యక్రమంలో కురుమూర్తి స్వామి భక్తులు, ఆయా గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## త్వరలో ఎకో పార్క్, కాటేజీలు ప్రారంభం

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**





**టీ మీడియా ,అక్టోబర్ 28,మెదక్ జిల్లా ప్రతినిధి:** అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ చేతుల మీదుగా త్వరలో ప్రారంభోత్సవానికి అటవీ శాఖ ఆధ్వర్యంలో చేస్తున్న ఏర్పాట్లను మంగళవారం కలెక్టర్ డీఎఫ్ఓ జోజి అటవీ శాఖ సిబ్బందితో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నర్సాపూర్ ఎకో పార్క్ కాటేజీలు సాధ్యమైనంత త్వరగా యాత్రికులకు అందుబాటులోకి తీసుకు రావడానికి అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు.మరింత సౌకర్యాలు యాత్రికులకు కల్పించాలని ఉద్దేశంతో కాటేజీ నిర్మాణాలు ప్రభుత్వం చేపట్టిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ జోజి అటవీ శాఖ అధికారులు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో రైతుల గోస

**-తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్**




**టీ మీడియా, అక్టోబర్ 28, మెదక్ ప్రతినిధి:** ఆరుకాలం కష్టపడి పండించిన రైతుకు, చివరి దశలో చేతికి వచ్చిన వరి ధాన్యం కొనుగోలు చేయడానికి కొనుగోలు కేంద్రాలకు వెళితే ప్రస్తుతం కురిసిన వర్షానికి ధాన్యం తడిసి రైతుల గోస అనుభవిస్తున్నారు. మెదక్ జిల్లా వెల్దుర్తి మండలంలోని కొనుగోలు కేంద్రాల్లో 10 రోజులు గడుస్తున్న పూర్తిస్థాయిలో కాంట మొదలు కాకపోవడం, పూర్తిస్థాయిలో మిల్లులు అనుమతి రాకపోవడంతో, ప్రస్తుతం రైతుల పరిస్థితి మూలిగే నక్కపై తాటి పండు పడ్డట్టుగా మారింది. దీనికి తోడు ప్రకృతి వైపరీత్యం తుఫాను రావడంతో, ఎండబెట్టుకొని పట్టుకున్న ధాన్యం కూడా తడవడంతో, రైతులు లబోదిబోమని ఏడుస్తున్నారు. దీనికి తోడు ప్రతి సెంటర్లో ధాన్యం పట్టుకునే మిషన్లు కూడా, పూర్తిస్థాయిలో నడవక, మురాయిస్తున్నాయి. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వరి ధాన్యం తేమ శాతం కేవలం 17 శాతమే ఉండాలని, నిబంధనలు పెట్టగా, ప్రస్తుతం రైతుల వరి ధాన్య పరిస్థితులు, తారుమారుగా మారాయి. గడచినరెండు రోజులుగా తుఫాన్ ప్రభావం వెల్దుర్తి మండలంలో ఎక్కువగా ఉండడంతో, రైతులు కప్పుకున్న ధాన్యం రాశులు కూడా తడిచాయి. తుఫాన్ ప్రభావంతో రైతులు 25 శాతం ఉన్న ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని,డిమాండ్ చేస్తున్నారు.జిల్లా ఉన్నతాధికారులు కొనుగోలు కేంద్రాలను పరిశీలించి, యుద్ధ ప్రాతిపదికపై రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, మండల రైతుల డిమాండ్ చేస్తున్నారు.

**అకాల వర్షంతో ధాన్యం తడిసి..**

మల్లేశం రైతు సొసైటీ కేంద్రంలో ధాన్యం పోశాను. కాంటాలు సాగే తరుణంలో తుఫాన్ ప్రభావంతో ధాన్యం తడిసి ముద్దయింది అని ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు.

## పోలీసుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**టీ మీడియా, అక్టోబర్ 28, మెదక్ జిల్లా ప్రతినిధి:**చేగుంట పోలీస్ స్టేషన్ లో పోలీసు అమరవీరుల వారోత్సవాల లో సందర్భంగా మంగళవారం చేగుంట ఎస్ఐ శ్రీ చైతన్య కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈకార్యక్రమానికి జిల్లా అడిషనల్ ఎస్పీ మహేందర్,తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై రక్తదాతలను అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ, రక్తదానం చేయడం మహాదానం. ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి ఈ రక్తం వారికీ ప్రాణదానం అవుతుందని. పోలీసు అమరవీరుల స్మరణలో భాగంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శం అని అన్నారు. ఈ కార్యక్రమం రామాయంపేట సీఐ వెంకటరాజా గౌడ్, తూప్రాన్ సి ఐ కృష్ణ గౌడ్ చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి, చిన్న శంకరంపేట్ ఎస్సై నారాయణ గౌడ్ , వెల్దుర్తి ఎస్ఐ రాజు, చేగుంట ఎస్ ఐ 2 బిక్య నాయక్,చేగుంట ప్రముఖ సంఘ సేవకులు అయిత పరంజ్యోతి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తన్నీరు సత్యనారాయణ రావుకు నివాళులు

**-మాజీ డిప్యూటీ స్పీకర్**



**టీ మీడియా అక్టోబర్ 28:** మెదక్ జిల్లా ప్రతినిధి:మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ మంగళవారం ఉదయం అనారోగ్యంతో మరణించారు. మాజీ మంత్రి హరీష్ రావు నివాసం హైదరాబాదులోని కోకాపేటలో తన్నీరు సత్యనారాయణ భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీ డిప్యూటీ స్పీకర్ యం.పద్మాదేవేందర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,మాజీ ఇఫ్కో డైరెక్టర్ యం.దేవేందర్ రెడ్డి.అనంతరం హరీష్ రావు గారిని పరామర్శించి,వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించని ఆ భగవంతుని ప్రార్థించారు.

## పోలీసుల సైకిల్ ర్యాలీ

**- అమర పోలీసుల సంస్మరణ**





**టీ మీడియా, అక్టోబర్ 28, పెద్దపల్లి బ్యూరో :** కాల్వ శ్రీరాంపూర్ పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రం లో ఎస్ ఐ వెంకటేష్ ఆధ్యర్యంలో సైకిల్ ర్యాలీ ఏర్పాటు చేశారు ముఖ్య అతిథిగా పెద్దపల్లి డీసీపీ కరుణాకర్,ఏసిపి గజ్జి కృష్ణ, గోదావరిఖని ఏసిపి రమేష్ జెండా ఊపి ఈ కార్యక్రమాన్ని ప్రారంభం చేశారు, మండల కేంద్రంలోనీ అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి ప్రారంభమై ప్రధాన విధుల మీదుగా సాగుతూ బేగంపేట చౌరస్తా వరకు సాగిందిఈ సందర్భంగా పోలీసు వారు మాట్లాడుతూ అమరుల త్యాగాలు మరువలేనివి అని ప్రతి ఒక్కరూ వారి సేవను స్మరించుకోవాలని అన్నారు పోలీసు అమరవీరులు చేసిన త్యాగాల గురించి ప్రజలందరికీ తెలియాలని ఉద్దేశంతో ఈ సైకిల్ ర్యాలీ నిర్వహించామనీ వారు తెలిపారు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తే ప్రజల్లో పోలీసుల పట్ల గౌరవాన్ని పెంపొందించడంలో తోడ్పతాయని అన్నారు ఈ కార్యక్రమం లో సుల్తానాబాద్ సి ఐ సుబ్బారెడ్డి, ఎలిగేడు, జూలపల్లి, పొట్కాపల్లి ఎస్ ఐ లు మరియు పోలీసు సిబ్బంది, పోలీసు అమరవీరుల కుటుంబసభ్యులు మరియు యువకులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్డీవో కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్



**టీ మీడియా, అక్టోబర్ 28, మంచిర్యాలబ్యూరో :** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సందర్శించారు. ఆర్డీవో శ్రీనివాస్ రావు తో కలిసి జాతీయ రహదారి విస్తరణలో ఆర్బిట్రేషన్ సంబంధిత రికార్డులను పరిశీలించారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా ప్రభావిత గ్రామాలలో అవార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేసి, ఆర్బిట్రేషన్ సంబంధిత రికార్డులను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ సిబ్బంది తదితరులున్నారు.

## హనుమంత్ రెడ్డిని కలిసిన మాజీ సర్పంచ్



**టీ మీడియా, అక్టోబర్ 28,వేడ్చల్:**మంగళవారం రోజు జూబ్లీహిల్స్‌లోని నివాసంలో, ఉమ్మడి ఖుత్బుల్లాపూర్ మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ ప్రతినిధి, దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్ ఖుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా ప్రాంతీయ రాజకీయ పరిణామాలపై చర్చ జరిపారు.కార్యక్రమంలో అమరం ముత్యం రెడ్డి, మాజీ ఎం.పి.టి.సి బండారి మహేష్ , దొంతి మహేష్ ముదిరాజ్, ఆకుల మదు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కు మంత్రి జూపల్లి నివాళులు



**టీ మీడియా,అక్టోబర్ 28,చిన్నంబావి:** మండలం చిన్నమారుర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ తిరుమల్ రెడ్డి, గుండె పోటు తో సోమవారం నాడు మరణించారు. విషయం తెలుసుకున్న మంత్రి జూపల్లి కృష్ణారావు, మంగళవారం నాడు తిరుమల్ రెడ్డి, మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. వారు కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తు చేశారు వారి ఇద్దరి ఆడ పిల్లల చదువుకు సహకారం చేస్తానన్నారు వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మి కుటుంబానికి అండగా ఉంటాం అని భరోసా ఇచ్చారు. మంత్రి సొంత గ్రామం అయిన పెద్దదగడ లో గత పది రోజుల క్రితం చనిపోయిన కుటుంబాలను పరామర్శించి మనో ధైర్యం నింపారు. ఈ కార్యక్రమంలో మంత్రి తో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్ర శేఖర్ యాదవ్, సీనియర్ నాయకులు కళ్యాణ్ రావు, చిదంబర్ రెడ్డి, రంజిత్ కుమార్, బిచ్చన్న, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు, వున్నారు.

## విద్యుత్ సరఫరా పనులు ప్రారంభించాలి

**-జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**టీ మీడియా, అక్టోబర్ 28,వనపర్తి:** వనపర్తి మండలం పెద్దగూడెం తండాకు విద్యుత్ సరఫరా కోసం లైన్ ఏర్పాటు చేసేందుకు త్వరతగతిన పనులు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ తన చాంబర్లో పెద్దగూడెం తండాకు విద్యుత్ సరఫరా లైన్ ఏర్పాటు విషయంపై డీఎఫ్ఓ అరవింద్ ప్రసాద్ రెడ్డి తో కలిసి సంబంధిత అధికారులతో జిల్లాస్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు.కలెక్టర్ మాట్లాడుతూ.. వనపర్తి మండలం పెద్దగూడెం తండాకు విద్యుత్ సరఫరా కోసం లైన్ ఏర్పాటు చేసేందుకు అవసరమయ్యే స్థలం గురించి అధికారులు చేసిన సర్వే నివేదికను పరిశీలించారు. ఇందుకోసం మొత్తం 1526 మీటర్ల అటవీ భూమి అవసరం పడుతుందని సర్వే నివేదికలో పేర్కొనగా, ఇందుకు కమిటీ ఆమోదం తెలిపింది అని చెప్పారు. ఇక విద్యుత్ లైన్ వేసేందుకు కమిటీ నుంచి లైన్ క్లియర్ అయినట్లు చెప్పారు. ఇక వెంటనే పెద్దగూడెం తండాకు విద్యుత్ సరఫరా కోసం లైన్ ఏర్పాటు చేసేందుకు త్వరతగతిన పనులు ప్రారంభించాలని సూచించారు. అయితే లైను ఏర్పాటు చేసే సమయంలో విద్యుత్ అధికారులు అవసరం మేరకే ఒక పద్ధతి ప్రకారం కొమ్మలను తొలగించాలని కలెక్టర్ సూచించారు.కొమ్మలను తొలగించే ముందు అటవీ అధికారులకు సమాచారం అందించాలని తెలియజేశారు. అదేవిధంగా, వనపర్తి మండలం పరిధిలోని సవాయిగూడెం గ్రామ చెరువుకు నీటి సరఫరా చేసేందుకు కాలువ నిర్మాణం గురించి నీటిపారుదల శాఖ అధికారులతో కలెక్టర్ ఆరా తీశారు. ఇందుకోసం కావాల్సిన అటవీ స్థలం గురించి పర్వేష్ పోర్టల్ లో నమోదు చేయాలని సూచించారు. వెంటనే సవాయిగూడెం చెరువుకు నీరు అందించేందుకు కాల్వ నిర్మాణం కోసం చర్యలు చేపట్టాలన్నారు. తద్వారా గ్రామంలో పంట అవసరాలకు సాగునీటిని అందించడం సులభతరం అవుతుందని తెలియజేశారు.

## పునరుజ్జీవ పంట ఉత్పత్తిపై శిక్షణ



**టీ మీడియా, అక్టోబర్ 28,ముత్తారం :** ముత్తారం మండలంలోని సీతంపల్లి గ్రామంలో నవ క్రాంతి ఎఫ్ పి సి ఎల్ ఆధ్వర్యంలో ఆర్ ఏ ప్రాజెక్ట్ లో భాగంగా మంగళవారం రైతుల శిక్షణ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో నవ క్రాంతి సంస్థ ప్రతినిధి ఎస్.రాజశేఖర్ రైతులతో మాట్లాడుతూ పునరుజ్జీవన పంట ఉత్పత్తిపై ముఖ్యమైన అంశాలను వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో రైతులకు కవర్-క్రాపింగ్, సంరక్షణ పద్ధతులు, పంట మార్పిడి, బహు పంటలు %డ% అంతర పంటలు, శాశ్వత పంటలు, సహజ ఎరువులు, రసాయన ఎరువుల తగ్గింపు, సహజ పంట రక్షణ, క్రిమిసంహారక రసాయనాల తగ్గింపు, నీటి వినియోగ సామర్థ్యపు చర్యలు, మట్టి నిర్వహణ గురించి విపులంగా వివరించారు. శిక్షణ కార్యక్రమం అనంతరం రైతులకు వేప నూనె, పిపి ఈ కిట్లు, పి ఎస్ బి, లింగాకర్షక బుట్టలు, జిగురు అట్టలు అందించారు. ఈ కార్యక్రమంలో నవ క్రాంతి సంస్థ సిబ్బంది ఎన్ రాజశేఖర్, మధుకర్, రాజు, గ్రామ రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పంపిణీ..




**టీ మీడియా, అక్టోబర్ 28,సుల్తానాబాద్:** వాసవి క్లబ్ ల ఆధ్వర్యంలో విద్యార్థులకు మంగళవారం నోట్ బుక్స్ పంపిణీ చేశారు, గవర్నర్ అధికారిక పర్యటనలో భాగంగా వాసవి క్లబ్, వాసవి వనిత క్వీన్స్ క్లబ్ లను సుల్తానాబాద్ లో సందర్శించారు, వారిని మర్యాద పూర్వకంగా సత్కరించుకోవడం జరిగింది. క్లబ్ ఆదాయ వ్యయంలకు సంబంధించి వివరాలను పరిశీలించారు, క్లబ్ స్క్రాప్ బుక్, ఫోటో ఆల్బమ్ చూసినారు.అనంతరం సేవా కార్యక్రమంలో భాగంగా గవర్నర్ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ సుల్తానాబాద్ వాసవి వనిత క్వీన్స్ క్లబ్ సుల్తానాబాద్ వారు శాస్త్రీనగర్ లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నోటుబుక్కులు, పెన్నులు, పెన్సిల్, రబ్బర్లు పంపిణీ చేయడం జరిగింది. అంగవాడి లోని చిన్న పిల్లకు పలకలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమలో గవర్నర్ ఇల్లందుల కిషోర్ కుమార్, అల్లెంకి లింగమూర్తి, యాంసాని రమాదేవి, బాదం వాణి, కాసం సత్యనారాయణ, పి ఎస్ టి లు పల్ల సౌమ్య, పల్ల అలేఖ్య, నాగమల్ల సంధ్య, అల్లెంకి హరీష్, అనగంవంశీ, కొమురవెల్లి రమేష్, పి, రమేష్, పి. వాణి పలువురు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ రంజిత్‌రెడ్డి బెదిరిస్తుండు

**కలెక్టరేట్ వద్ద బాధితుల ధర్నా**



**టీ మీడియా, అక్టోబర్ 28,మేడ్చల్ :** చేవెళ్ల మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి, మరో ముగ్గురు భూ ఆక్రమణకు పాల్పడుతున్నారని, బెదిరిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మేడ్చల్ కలెక్టరేట్ వద్ద సోమవారం బాధితులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రంజిత్ రెడ్డికి వ్యతిరేకంగా ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేశారు. ధర్నాకు సీపీఐ మద్దతు తెలిపింది. షామీర్‌పేట్ మండలం బొమ్మరాసిపేట్ శివారులోని లియోనియో రిసార ట్స్‌ను గడ్డం రంజిత్ రెడ్డి, రామరాజు, ప్రవీ ణ్ రావ్, తిరుపతి రెడ్డి కొనుగోలు చేసి ఆక్రమణ, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని బాధితులు ఆరోపించారు.తమ భవనాన్ని ఫోర్జరీ సంతకాలతో కబ్జా చేశారని, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన పోలీసులు పట్టించుకోవడంలేదని కపిల్‌శర్మ ఆవేదన వ్యక్తం చేశారు. తనపైనే పోలీసులు కేసు నమోదు చేశారని వాపోయాడు. సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి సాయిల్ గౌడ్ ధర్నాలో మాట్లాడుతూ పోలీసులపై రంజిత్ రెడ్డి ఒత్తిడి చేస్తు న్నారని, అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. బాధితులు ఎం పీ ఈటల రాజేందర్‌ను కలిసి సమస్యను విన్నవించారు. రిసార్టులోకి నీళ్ల కోసం అక్రమంగా కలెక్టర్ ఆఫీసు ముందు నుంచి సుమారు మూడు కిలోమీటర్లు పైపులైన్ వేశారని, అక్రమంగా నీరు వాడుకుంటున్నారని ఆరోపించారు. రోడ్లు బంద్ చేయడం వల్ల ఇబ్బంది అవుతుందని వివరించారు. పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానని ఎంపీ ఈటల హామీ ఇచ్చారు.

## గంజాయి విక్రయిస్తున్న నలుగురు అరెస్ట్

**టౌన్ ఇన్స్పెక్టర్ కమలాకర్**



**టీ మీడియా, అక్టోబర్ 28,జడ్చర్ల :** గంజాయి విక్రయిస్తున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు జడ్చర్ల టౌన్ సిఐ కమలాకర్ తెలిపారు. జడ్చర్ల పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ మాట్లాడారు. మహబూబ్‌నగర్ ఆర్ఎన్సిసి యూనిట్, ఈగల్ టీం, జడ్చర్ల పోలీసుల సంయుక్తంగా మాచారం గ్రామం ఎన్ హెచ్ 44 హైవే వద్ద గంజాయి విక్రయంపై ప్రత్యేక దాడి నిర్వహించడం జరిగిందన్నారు. అబ్దుల్ రెహమాన్ టీ స్టాల్వద్ద అనుమానాస్పదంగా పారిపోతున్న నలుగురు వ్యక్తులను పోలీసులు వెంబడించి పట్టుకున్నారు. విచారణలో వారు గంజాయి కొనుగోలు, విక్రయ కార్యకలాపాలలో పాల్గొన్నట్లు తేలిందని పేర్కొన్నారు.మహబూబ్ నగర్ ప్రాంతానికి చెందిన, చెందిన మరికంటి సుమంత్ రెడ్డి, అబ్దుల్ రెహమాన్, బీహార్ రాష్ట్రానికి చెందిన శుభోద్ కాంత్ శర్మ, సత్తు యాదవ్ కుమార్ వీరు గంజాయి కొనుగోలు,విక్రయ కార్యకలాపాలు కొనసాగిస్తున్నట్లు నిర్ధారణ అయిందన్నారు. మొత్తం 241 గ్రాముల గంజాయి, 4 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని, నిందితులను అరెస్ట్ చేసి నే స్థానంలో హాజరు పరిచినట్లు తెలిపారు. మాదకద్ర వేల దరిదాపుల్లోకి కూడా ఎవరు పోకూడదని ఆరోగ్యంగా వచ్చిన పనులు చేసుకుంటూ ప్రశాంతంగా జీవించాలని సూచించారు. చట్ట విరుద్ధమైన పనులు చేసి కటకటాల పాలు కాకూడదని ప్రజలు ఈ అంశాన్ని పరిగణలోకి తీసుకోవాలన్నారు. ఆర్ఎన్సీసీ యూనిట్, ఈగల్ టీం జడ్చర్ల పోలీస్ ఎస్ఐ ఖాదర్, విష్ణు, భారత, నరసింహ, కాశీనాథు, వీరేశ్ లని జిల్లా ఎస్పీ డి. జానకి ప్రత్యేకంగా అభినందించారు.

## వారోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్




**టీ మీడియా, అక్టోబర్ 28 ,నిర్మల్ :** జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలకు సంబంధించి గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈనెల 27వ తేదీ నుంచి, నవంబర్ రెండవ తేదీ వరకు విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వారోత్సవాల్లో భాగంగా విజిలెన్స్ ప్రాముఖ్యతపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఈ గోడప్రతుల ఆవిష్కరణ కార్యక్రమంలో విజిలెన్స్ ఇన్స్పెక్టర్ రవీందర్ సంతోషం, అసిస్టెంట్ జియాలజిస్ట్ వెంకట్ రెడ్డిలు పాల్గొన్నారు.

# మీకెందుకు టెన్షన్?

## రూ.5 వేలు ఇవ్వండి చాలు




**టీ మీడియా , అక్టోబర్ 28 , కరీంనగర్? :** రేషన్?కార్డు ఉంటేనే రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రభుత్వ పథకాలు అనేవి అర్హుల వరకు చేరతాయి. దీన్నే ఆసరాగా చేసుకుంటున్న కొందరు అక్రమార్కులు రేషన్? కార్డు దందాకుపూనుకుంటున్నారు. ప్రతి ఏడాది రూ.లక్షలు సంపాదించే వ్యాపారులు, సొంత భవనాలు, భూములు ఉండి నెలకు రూ.లక్షల్లో ఆదాయం పొందుతున్న వారు, ఖరీదైన కార్లలో తిరిగే వారూ రేషన్? కార్డులు పొందారు. అంగట్లో సరకులా దళారులు ధరలు నిర్ణయించడంతో ధనవంతులు ఉపయోగించుకున్నారు. కొన్నిచోట్ల మీసేవ కేంద్రాల నిర్వాహకులు, ఇంకొన్ని చోట్ల తహసీల్దార్? కార్యాలయంలోని కిందిస్థాయి సిబ్బంది, కంప్యూటర్? ఆపరేటర్లు ఈ దళారుల అవతారమెత్తారు. డబ్బు ఉన్నవారికే కాకుండా, తక్కువ ఆదాయం ఉన్నవారికీ 'అంతా మేమే చూసుకుంటాం' అని చెప్పి వసూళ్లకు పాల్పడ్డారు. అనర్హులకు కార్డులు అందజేశారు.కరీంనగర్?లో ఏడాదికి రూ.కోట్ల టర్నోవర్? సాగించే ఓ వ్యాపారి రేషన్?కార్డు తీసుకున్నారు. తనకు తెలిసిన వ్యక్తి ద్వారా ఈ కార్డును పొందారు. దళారికి రూ.5 వేలు ఇస్తే పని అయిపోయింది .పెద్దపల్లి పట్టణంలో చౌకధరల దుకాణాల వద్దకు కారులో వచ్చి నెల నెలా రేషన్? బియ్యం తీసుకెళ్తున్నారు. ఇటీవల కొత్తకార్డుల జారీ సమయంలోనూ ఇలాంటి వారు కార్డులు పొందారు.జగిత్యాల, కోరుట్ల, మెట్?పల్లిలో హెూటళ్లు, వస్త్ర వ్యాపారాలను నిర్వహించే వారిలో కొందరు రేషన్?కార్డులు తీసుకున్నారు. వారు ఏటా రూ.కోట్లలో వ్యాపార లావాదేవీలు నిర్వహించేవారే.రాజన్న సిరిసిల్ల జిల్లాలో బడా నాయకులు, పెద్ద వ్యాపార కుటుంబాలకు చెందిన వారికి కూడా రేషన్? కార్డు రావడాన్ని చూసి విస్తుపోతున్నారు.

**ఉమ్మడి కరీంనగర్? జిల్లాలో ఇలా :**

ఈ ఏడాది జనవరిలో 9,77,333 కార్డులు ఉండగా, అక్టోబరు వరకు 10,98,293 కార్డులు అయ్యాయి. ప్రస్తుతం 1,20,960 పెరిగాయి.ఈ ఏడాది జులై 14 నుంచి కొత్త కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ రిజిస్ట్రేషన్? ప్రక్రియ నిరంతరం అవడం వల్ల ఇప్పటికీ ఇంకా ఆన్?లైన్?లో నమోదు చేస్తున్నారు.

**కలెక్టర్ల దృష్టికి వెళ్లడంతో :**

డబ్బులు తీసుకుని కార్డులు జారీ చేశారనే ఫిర్యాదులు జిల్లా కలెక్టర్లకు వెళ్లడంతో వీటి విషయమై దృష్టి సారించారు. కింది స్థాయి సిబ్బందితో పాటు దళారుల ప్రమేయం ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించి మరింత లోతుగా ఆరా తీయాలని ఆర్డీవోలు, పౌర సరఫరాల శాఖ డీఎస్?వోలను ఆదేశించినట్లు తెలిసింది. అధికారులు కొన్ని చౌకధరల దుకాణాలను ఎంపిక చేసి, ముందుగా వాటిని తనిఖీ చేయడంలో ముందుకు సాగుతున్నారు.

ఈ ఏడాదిలో కార్డులు :

| జిల్లా | జనవరి | అక్టోబరు | పెరిగినవి |
|---|---|---|---|
| కరీంనగర్? | 2,76,895 | 3,15,712 | 38,817 |
| జగిత్యాల | 3,07,091 | 3,48,058 | 40,967 |
| పెద్దపల్లి | 2,19,622 | 2,41,807 | 22,185 |
| సిరిసిల్ల | 1,73,725 | 1,92,716 | 18,991 |

# చదివింది టెన్త్ క్లాస్

## రూ.400 కోట్లు వసూళ్లు




**టీ మీడియా , అక్టోబర్ 28, అమరావతి :** విజయవాడ కేంద్రంగా నాలుగు నెలల క్రితం తేలిన అద్విక ట్రేడింగ్ మోసం కేసు దర్యాప్తు కొలిక్కి వచ్చింది. సోమవారం హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలు ఏజెంట్ల నివాసాల్లో సోదాలు చేశాయి. సంస్థ యజమాని ఆదిత్య, అతని భార్య సుజాత, మరో 8 మంది ఏజెంట్ల అరెస్టు వివరాలను ఒకటి, రెండు రోజుల్లో వెల్లడించనున్నారు.అధిక వడ్డీల పేరిట ఎర: ఏలూరు జిల్లాకు చెందిన ఆదిత్య హైదరాబాద్‌లో స్థిర పడ్డాడు. టెన్త్ వరకు చదివాడు. విజయవాడ వచ్చి ఓ ప్రైవేటు బీమా సంస్థలో ఏజెంట్ చేరాడు. అదే సంస్థలోని ఏజెంట్ అయిన పెనమలూరు యువతి సుజాతను వివాహం చేసుకున్నాడు. బీమా వ్యాపారంలో అనుభవం వచ్చాక 2022లో అద్విక ట్రేడింగ్ కంపెనీ పెట్టాడు. రూ.లక్ష పెట్టుబడి పెడితే, నెలకు ఆరు శాతం వడ్డీ ఇస్తామని నమ్మించాడు. వసూలు చేసిన సొమ్మును ట్రేడింగ్‌లో పెట్టి, లాభాల్లో వడ్డీ ఇస్తానని ఆశ పెట్టాడు. 62 మంది ఏజెంట్లను నియమించి ఆకర్షణీయ కమీషన్ ఆశ పెట్టాడు.ఏలూరు, ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో పెద్ద ఎత్తున ఏజెంట్లను పెట్టి 1,500 మంది నుంచి రూ.400 కోట్లు వసూలు చేశాడు. కొన్నాళ్లే ట్రేడింగ్ చేసి మిగిలిన సొమ్మును వడ్డీ, ప్రోత్సాహకాలు ఇచ్చేందుకే రొటేషన్ చేశాడు. ఏజెంట్లకు అధిక కమీషన్లు ఇచ్చేందుకే ఉపయోగించాడు.

### రూ.39 కోట్లకు లెక్కల్లేవు

అధిక వడ్డీ పేరుతో వసూలు చేసిన డిపాజిట్లలో రూ.260 కోట్లు తిరిగి చెల్లించినట్లు ఈ కేసు పై ఏర్పాటైన సిట్ తేల్చింది. ఇంకా 1,200 మందికి రూ.140 కోట్లు చెల్లించాలి. ఎక్కువ మొత్తం ఆడంబరాలకే ఖర్చు చేసినట్లు గుర్తించారు. అందరినీ నమ్మించేందుకు ఏడాదిన్నరపాటు విజయవాడ నోవాటెల్ హెూటల్‌లో ఖరీదైన సూట్‌లో బస చేసి, నెలకు రూ.3 లక్షలు అద్దె చెల్లించాడు. రూ.39 కోట్లకు అసలు లెక్కలు లేవని వెల్లడైంది. మరోవైపు 32 మంది ఏజెంట్లు రూ.49 కోట్ల వరకు రావాల్సిన దాని కంటే ఎక్కువ లబ్ధి పొందినట్లు గుర్తించారు. 30 మంది ఏజెంట్లు రూ.9 కోట్ల వరకు నష్టపోయారు.

### ఏకకాలంలో తొమ్మిది చోట్ల సోదాలు

సోమవారం హైదరాబాద్, విజయవాడ, ఒంగోలు, గుంటూరు, తదితర 9 ప్రాంతాల్లో ఏకకాలంలో ప్రధాన ఏజెంట్ల ఇళ్లల్లో పోలీసులు సోదాలు చేశారు. కొందరిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో రూ.100 కోట్ల విలువైన 55 ఆస్తులను గుర్తించారు.వీటి అటాచ్ కోరుతూ ప్రభుత్వానికి లేఖ రాశారు. పలు బ్యాంకు అకౌంట్లలో రూ.3 కోట్లు ఫ్రీజ్ చేశారు. అలాగే బంగారు ఆభరణాలు కూడా స్వాధీనం చేసుకున్నారు. డిపాజిటర్లకు న్యాయం చేయడానికి, ప్రత్యేక కోర్టు ఏర్పాటు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ మేరకు ప్రభుత్వానికి ప్రతిపాదించనున్నారు. త్వరలో దీనిపై ఉత్తర్వులు వెలువడే వీలుంది.

# కుటుంబంలో అందరూ క్రీడాకారులే



**టీ మీడియా , అక్టోబర్ 28 , వరంగల్ :** ?సాధారణంగా ఒక కుటుంబంలో ఒకరో లేదా ఇద్దరో క్రీడాకారులు ఉండటం గొప్ప. అలాంటిది ఈ ఫ్యామిలీలో నలుగురు ఆటగాళ్లు ఉన్నారు. జూల రమేశ్?-విజయలక్ష్మి దంపతులు వరంగల్? జిల్లా గీసుకొండ మండలం శాయంపేటహవేలీ గ్రామానికి చెందిన వారు. ఈ దంపతులకు కుమారుడు అరవింద్?(27), కుమార్తె(25) ఉన్నారు. శాయంపేట హవేలీ గ్రామం మూడు దశాబ్దాల క్రితం బాల్? బ్యాడ్మింటన్? క్రీడలకు పుట్టినిల్లుగా ఉండేది.దీంతో తన చిన్నతనంలోనే జూల రమేశ్?కు బాల్? బ్యాడ్మింటన్?పై మక్కువ ఏర్పడింది. డిగ్రీ వరకు చదువుతున్న ఆయన ఆలిండియా యూనివర్సిటీ క్రీడల్లో మూడుసార్లు కాకతీయ యూనివర్సిటీ తరఫున ఆడారు. ఒకసారి కెప్టెన్?గా కూడా ఆయన వ్యవహరించారు. పాఠశాలతో పాటు ఇంటర్? చదువుతున్న సమయంలో పదిసార్లు జాతీయ స్థాయి క్రీడల్లో ఆడి ఎన్నో పతకాలు, బహుమతులను సొంతం చేసుకున్నారు. సుమారుగా 20 ఏళ్లపాటు ఓ ప్రైవేటు పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పని చేస్తూ ఎంతో మంది క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వస్తున్నారు.

### భార్యనూ క్రీడల్లోకి తీసుకొచ్చి

మంచిర్యాల జిల్లాకు చెందిన విజయలక్ష్మిని రమేశ్? 1993లో వివాహం చేసుకున్నారు. విజయలక్ష్మి చదువుకునే రోజుల్లో వాలీబాల్?, ఖోఖో, కబడ్డీ క్రీడల్లో పాల్గొని రాష్ట్రస్థాయి క్రీడల్లో రాణించారు. పలు క్రీడల్లో అనుభవం ఉన్న విజయలక్ష్మికి రమేశ్? వివాహం తర్వాత తనకిష్టమైన బాల్? బ్యాడ్మింటన్? ఆమెకు నేర్పాడు. భర్త ప్రోత్సాహంతో విజయలక్ష్మి ఐదుసార్లు రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొన్నారు. అక్కడ సత్తా చాటారు. ప్రస్తుతం ఆమె శాయంపేటహవేలీ గ్రామంలో ఈజీఎస్? పథకం ఫీల్డ్? అసిస్టెంట్?గా పని చేస్తున్నారు.

### తల్లిదండ్రుల బాటలోనే పిల్లలు

రమేశ్? తన కుమారుడైన అరవింద్?కు చిన్నప్పటి నుంచి బాల్? బ్యాడ్మింటన్?లో శిక్షణ ఇస్తూ వస్తున్నారు. అరవింద్? నాలుగుసార్లు రాష్ట్రస్థాయి, రెండుసార్లు యూనివర్సిటీ తరఫున పాల్గొన్నారు. రెండుసార్లు జాతీయస్థాయికి ఎంపికై హరియాణా, ఛత్తీస్?గఢ్?లలో జరిగిన పోటీల్లో పాల్గొని బహుమతులు గెల్చుకున్నాడు. బీటెక్? వరకు చదువుకున్న అరవింద్?, 2020లో రైల్వేలో అసిస్టెంట్? డ్రైవర్?గా ఉద్యోగం సాధించాడు.ప్రస్తుతం కాజీపేట రైల్వేస్టేషన్?లో పని చేస్తున్నాడు. రమేశ్? కుమార్తె శ్రీనిధి హైదరాబాద్?లోని మల్లారెడ్డి వైద్య కళాశాలలో డెంటల్? విద్యను పూర్తి చేసింది. ప్రస్తుతం ఇంటర్న్?షిప్? చేస్తోంది. ఆమె ఏడుసార్లు రాష్ట్రస్థాయి బాల్? బ్యాడ్మింటన్? పోటీల్లో పాల్గొన్నారు. నాలుగుసార్లు జాతీయస్థాయి పోటీలకు ఎంపికై కర్ణాటక, ఛత్తీస్?గఢ్?, హరియాణా, న్యూదిల్లీలో జరిగిన పోటీల్లో పాల్గొని పతకాలు సాధించారు. ఇప్పటికీ కూడా ఆ కుటుంబం క్రీడల్లో రాణిస్తుండటంపై ఆ ఊరు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# యువకుల మధ్య ఘర్షణ

## ఒకరు మృతి



**టీ మీడియా , అక్టోబర్ 28, వరంగల్:** వరంగల్ తూర్పు కోట ప్రాంతంలో సోమవారం రాత్రి మద్యం మత్తులో యువకుల మధ్య జరిగిన ఘర్షణ ఒక నిండు ప్రాణాన్ని బలిగొంది. కొమట్ల బండ వద్ద జరిగిన ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన సంగరబోయిన సాయి (24) అనే యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. ?స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తూర్పు కోటకు చెందిన స్నేహితులు సంగారబోయిన సాయి (23), బోళ్ల రాజేష్ రెండు రోజులుగా మద్యం తాగుతూ గొడవ పడుతున్నారు.తూర్పు కోటలోని కొమట్ల బండ వద్ద మరోసారి గొడవ జరుగుతుండడంతో అదే ప్రాంతానికి చెందిన బంగారి వినీత్ మధ్యలో వచ్చాడు. మాకు సంబంధించిన గొడవతో నీకేం సంబంధం అంటూ సాయి అతని నెట్టు వేశాడు. దీంతో వినీత్ తన బంధువులకు కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకున్న బంగారి నవీన్, రాజుతో పాటు మరి కొంతమంది యువకులు సాయి పై విచక్షణ రహితంగా దాడి చేశారు.మద్యం మత్తులో తలెత్తిన ఈ ఘర్షణ పెరిగి, సాయిపై నిందితులు విచక్షణారహితంగా ప్రత్యేక దాడికి పాల్పడ్డారు. తీవ్ర గాయాల పాలైన సాయి స్పృహ కోల్పోయాడు. వెంటనే కుటుంబ సభ్యులు అతడిని మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. పోలీసుల సూచన మేరకు కుటుంబ సభ్యులు సాయిని చికిత్స నిమిత్తం ఎంజీఎం హాస్పిటల్‌కు తరలించగా అప్పటికే యువకుడు మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించినట్లు తెలిసింది. మిల్స్ కాలనీ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దాడికి పాల్పడిన నిందితుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. మద్యం మత్తులో జరిగిన ఈ ఘర్షణ తూర్పు కోట ప్రాంతంలో విషాద వాతావరణాన్ని సృష్టించింది. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

### తూర్పు కోటలో ఉద్రిక్తత

తూర్పు కోటలో సంగరబోయిన సాయిని విచక్షణహితంగా దాడి చేయడంతో మృతి చెందడంతో ఆ ప్రాంతంలో ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. దాడి చేసిన యువకులతో పాటు వాళ్ల కుటుంబ సభ్యులు కూడా రాత్రికి రాత్రే పారిపోయారు. దాడికి పాల్పడిన యువకుల ఇళ్లపై ఎక్కడ దాడులకు పాల్పడతారేమోనని పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మార్కెట్ చైర్మన్



**టీ మీడియా, అక్టోబర్ 28 ,ఆత్మకూరు :** వనపర్తి జిల్లా అమరచింత మండలం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్య కొనుగోలు కేంద్రం నందిమల్ల మరియు ఈర్లదిన్నె సెంటర్లను ఆత్మకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎండి రహమతుల్లా ప్రారంభించడం జరిగింది. వరికి మద్దతు ధర గ్రేడ ఏ ధాన్యానికి క్వింటాలకు 2389 రూపాయలు సాధారణ రకానికి 2369 రూపాయలు ఈ కార్యక్రమంలో సింగిల్ అధ్యక్షుడు గాడి కృష్ణమూర్తి ఆమర చింత మండలం అధ్యక్షులు మహేందర్ రెడ్డి టౌన్ ప్రెసిడెంట్ అరుణ్, ఏ ఈ ఓ మల్లేష్ అధికారులు సంఘ సిబ్బంది పాల్గొన్నారు

## బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా గాండ్ల సత్యనారాయణ



**టీ మీడియా, అక్టోబర్ 28 ,లక్షెట్టిపేట:** బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నుకున్న గాండ్ల సత్యనారాయణను జూనియర్ సివిల్ జడ్జి సాయి కిరణ్ మంగళవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ.. కక్షిదారులకు సేవలందించే క్రమంలో బార్ అసోసియేషన్ మార్గదర్శకంగా ఉండాలన్నారు. పెండింగ్ కేసులను వీలైనంత మేరకు న్యాయవాదులు రాజీ మార్గం ద్వారా పరిష్కారమయ్యేలా కృషి చేయాలని సూచించారు. కాగా, గత బార్ అసోసియేషన్ ఎన్నికల్లో కొమిరెడ్డి సత్తన్నకు, గాండ్ల సత్యనారాయణకు సమాన ఓట్లు పోల్ కావడంతో నిబంధనల మేరకు ఆరు నెలల చొప్పున పదవీ చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు.దాంట్లో భాగంగానే గాండ్ల సత్యనారాయణ అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం చేశారని తెలిపారు. నూతన అధ్యక్షునిగా ఎన్నికైన సత్యనారాయణ తనకు సహకరించిన న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు. బార్ అసోసియేషన్ ఆదర్శంగా ఉండేలా తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ అజయ్ కుమార్, మాజీ అధ్యక్షులు కొమిరెడ్డి సత్తన్న, ఎలక్షన్ కమిషనర్ గోవిందరావు, ఏజీపీ బి సంతోష్, వైస్ ప్రెసిడెంట్ నలినీకాంత్, జనరల్ సెక్రెటరీ ప్రదీప్ కుమార్, జాయింట్ సెక్రెటరీ ఎన్ సత్య గౌడ్, సీనియర్ న్యాయవాదులు రాజేశ్వరరావు, భూమారెడ్డి, సురేందర్, శ్రీధర్, కిరణ్ కుమార్, రవీందర్, రవికుమార్, జి పద్మ, రహమతుల్లా, రాజేశ్వర్, సదాశివ్, శివశంకర్, గణేష్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## పునరావాసల్లో.. లోటుపాట్లు ఉండొద్దు

పరిసర ప్రాంతాలకు రెస్క్యూ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను పంపాలని ఆదేశాలు జారీ చేశారు.గాలులు, వర్ష తీవ్రతను ముందుగానే అంచనా వేసి అందుకు తగినట్టుగా జాగ్రత్త వహించాలన్నారు. విశాఖ, ఉమ్మడి ఉభయగోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు సీఎంకు తెలిపారు. ఇప్పటికే తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లను పూర్తిస్థాయిలో అప్రమత్తం చేశామని సీఎస్ విజయానంద్వె ల్లడించారు. సమీక్షకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్?, అనిత, నారాయణ, సీఎస్ విజయానంద్, వివిధ శాఖల అధికారులు హాజరైయ్యారు.

### ప్రజలకు అండగా ఉండాలి

తుపాను ప్రభావిత ప్రాంతాలకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నాయకులు, కార్యకర్తలంతా ప్రజలకు అందుబాటులో ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. మొంథా తుపాను రాష్ట్రంపై ప్రభావం చూపుతుందన్నారు. ఎన్డీయే కూటమి ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. మొంథా తుపాను నేపథ్యంలో నేడు, రేపు అప్రమత్తంగా ఉండి ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. లీడర్ నుంచి కేడర్ వరకు ప్రజలకు అండగా ఉండాలని సూచించారు. తుపాను ప్రభావంతో కృష్ణా, పశ్చిమ గోదావరి, కోనసీమ, ఏలూరు జిల్లాల్లో అధిక వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు.ఎన్డీయే శ్రేణులు ప్రజలను అప్రమత్తం చేయాలని సీఎం సూచించారు. పరిస్థితి తీవ్రతను బట్టి రియల్ టైంలోనే మొబైల్ ఫోన్లకు సందేశాలు పంపిస్తున్నామన్నారు. పంటలను మునకనుంచి కాపాడేందుకు ఏం చర్యలు తీసుకోవాలో అధికారులకు తెలియజేశామన్నారు. ప్రాణ నష్టాన్ని పూర్తిగా తగ్గించడంతో పాటు ఆస్తి నష్ట నివారణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజల్ని చైతన్యపరుస్తూ ఎన్డీయే కార్యకర్తలు స్వచ్ఛంధ సేవకులుగా ముందుకు వచ్చి సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. అవసరమైతే కేంద్ర సాయం కూడా కోరతామన్నారు. ప్రజల ప్రాణాలు కాపాడి నష్టాన్ని తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

### ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిని మోహరించాం

ఫ్లాష్ ఫ్లడ్ వచ్చే అవకాశం ఉందన్న సమాచారంతో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిని క్షేత్రస్థాయిలో మోహరించామని తెలిపారు. సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులను వెనక్కి రప్పించామని, వారితోనూ ఎన్డీయే శ్రేణులు సమన్వయంతో ఉండాలని సూచించారు. ప్రతి గంటకు బులిటెన్ కూడా విడుదల చేస్తామన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలతో సహా కేడర్ నుంచి లీడర్ వరకు ప్రజలకు అండగా నిలబడాలని సూచించారు. కూటమిని ఆదరించిన ప్రజలకు మనం తోడుగా ఉండాలన్నారు. దాదాపు 39 నియోజకవర్గాలకు వర్ష ప్రభావం ఎక్కువగా చూపిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.